# ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత పాటించాలి



**ఇల్లందు, జూన్ 3, ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు చేసిన అందజేసిన వారిచే త్వరగా ఇంటి నిర్మాణాలు ప్రారంభిం చేలా చూడాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకరయ్య, మున్సిపల్ సిబ్బంది, వార్డు సభ్యులు, వార్డు ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 4 | జూన్ | 2025 • పేజీలు : 4








## ఆదమరిస్తే అంతే....
## వాహనదారుడా...

- ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు ?
- కాంట్రాక్టర్ పై చర్యలు ఏవి..?

# జర జాగ్రత్త!!!!



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 3, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి మండలంలో అబ్బుగూడెం నుండి సీతాయిగూడెం వరకు ఆర్ అండ్ బి శాఖ కొత్తగా నిర్మించిన రోడ్లు కుంగిపోవటంతో నెలలో 10 యాక్సిడెంట్లు జరగటం నియోజకవర్గం లో సంచలనం" సృష్టిస్తుంది. అబ్బుగూడెం పరిధిలోని మంగళవారం నాడు దమ్మపేట మండలంలోని ముష్టిబండ గ్రామానికి చెందిన రాసూర్ నాగలక్ష్మి , భర్త రాజులు కలిసి కొత్తగూడెం హాస్పటల్ కి వెళ్లే క్రమంలో ఇటువంటి ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు మీడియా ముఖంగా తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యనికి రోజుకో ప్రమాదం జరుగుతున్న పట్టించుకునే పరిస్థితి లేదని కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుటకే అధికార యంత్రాంగం పనిచేస్తుందని, లాభాల కోసమా..! ప్రాణాలు తీయడం కోసమా..! బీటీ రోడ్లు నిర్మాణం

మిగతా 2 లో...




# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే సాధ్యం

- ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 3, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి, కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 6 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్స హించాలన్నారు. మధ్యలో బడి మానివేసిన

మిగతా 2 లో...



# ఆదమరిస్తే అంతే.... వాహనదారుడా...

# జర జాగ్రత్త!!!

- ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు ?
- కాంట్రాక్టర్ పై చర్యలు ఏవి..?









**అన్నపురెడ్డిపల్లి, జూన్ 3, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి మండలంలో అబ్బగూడెం నుండి సీతాయిగూడెం వరకు ఆర్ అండ్ బి శాఖ కొత్తగా నిర్మించిన రోడ్లు కుంగిపోవటంతో నెలలో 10 యాక్సిడెంట్లు జరగటం నియోజకవర్గం లో సంచలనం" సృష్టిస్తుంది. అబ్బగూడెం పరిధిలోని మంగళవారం నాడు దమ్మపేట మండలంలోని ముష్టిబండ గ్రామానికి చెందిన రాసూర్ నాగలక్ష్మి , భర్త రాజులు కలిసి కొత్తగూడెం హాస్పటల్ కి వెళ్లే క్రమంలో ఇటువంటి ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు మీడియా ముఖంగా తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యానికి రోజుకో ప్రమాదం జరుగుతున్న పట్టించుకునే పరిస్థితి లేదని కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుటకే అధికార యంత్రాంగం పనిచేస్తుందని, లాభాల కోసమా..! ప్రాణాలు తీయడం కోసమా..! బీటీ రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయంటూ గ్రామంలో భారీ స్థాయిలో విమర్శలు కొనసాగుతున్నాయి. మండలంలోని ఓ రాజకీయ నాయకుడు అండతో నాసిరకం బీటీ రోడ్డు నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ కు అధికారులు అన్ని రకాల సహాయ సహకారం అందిస్తున్నారని, నీటి ప్రవాహం ప్రదేశాలలో లాభాల కోసం రోడ్డు పోశారా..! ప్రాణాలు తీయడానికి పోశారంటూ.. విమర్శలు వస్తున్నాయి. మార్గాలు ఏర్పాట్లు చేసిన ప్రదేశంలో బీటీ రోడ్డు కుంగి పోవడంతో గుంతలు పడినట్లుగా ద్విచక్ర వాహనదారులకు గాని, పాద చారులకు గాని తెలియటం లేదని అందువల్లనే ఇటువంటి ప్రమాదాలు తరచుగా చోటు చేసుకుంటున్నయని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఎన్ని వార్తలు రాసిన అధికార యంత్రాంగం స్పందించే పరిస్థితి కనిపించడం లేదని ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అంటూ భగ్గు మంటున్న ప్రజలు.

## కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్న అధికార యంత్రాంగం

బీటీ రోడ్డు నిర్మాణం నాసిరకం నిర్మించినప్పటికీ అధికారులు మాత్రం మా పరిధి కాదు. క్వాలిటీ కంట్రోల్ వారు చూసుకుంటారని మాట దాట వేయటం సర్వసాధారణమైంది. నిజానికి నిర్మాణం జరిగే సందర్భంలో అధికార యంత్రాంగం తప్పనిసరిగా విధులు నిర్వహించాలని అటువంటి ప్రదేశంలో వర్కు సంబంధించిన అధికార యంత్రాంగం పనిచేయాలని రోడ్డు నిర్మాణం జరిగే సందర్భంలో అధికారులు లేక పోవడంతో కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించి తూతూ మంత్రంగా పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం సర్వసాధారణం గా జరిగిందని అందువల్లనే తరచుగా ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికార యంత్రాంగం పై మండిపడుతున్నారు. రహదారిపై అనేక కథనాలు పలు పత్రికలలో ప్రచురించినప్పటికీ మాకు ఏమీ కాదులే ! మా పై అధికారులు మాకు అండగా ఉన్నారు. మమ్మల్ని ఎవరు ఏమి చేయలేదు ? ఎవరు ప్రాణాలు పోతే మాకేంటి మాకు జీతభత్యాలు వస్తున్నాయి కదా ! ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. మేము ఇంతే మా పని ఇంతే! అన్న ధీమాతో ఆర్ అండ్ బి శాఖ, అధికారులు విధులను నిర్వ హిస్తున్నట్లు స్పష్టత కనిపిస్తుంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై, అధికార యంత్రాంగం పై చర్యలు తీసుకోవాలని వీరిని పూర్తిగా విధుల నుండి బహి ష్కరించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి...)

పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. బడిబాట కార్యక్రమంలో అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు ఎవరైతే పిల్లలను పంపించడానికి ఇష్టపడటం లేదో దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు అందించే నాణ్యమైన విద్య గురించి వారికి అవగాహన కల్పించి తల్లిదండ్రుల డబ్బు వృధా కాకుండా చూడాల న్నారు. జిల్లావ్యాప్తంగా రానున్న రెండు వారాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి వాటికి తగిన మరమ్మతులను పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి అన్ని పాఠ శాలలకు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయాలు, పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉల్లాసం యాప్ ద్వారా 15 సంవత్సరాల కంటే పైబడిన వయస్సు వారిలో నిరక్షరాసులను గుర్తించి వారికి అభ్యాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహనలో భాగంగా, పాఠశాలల్లోని ఎకో క్లబ్స్ ఆధ్వర్యంలో, సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాలు ఎక్కువగా సేకరించిన పాఠశాలలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 100% ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో తులసి, చింత, ఉసిరి, వెలగ, మునగ, కరివేపాకు చెట్లు విస్తృతంగా నాటాలన్నారు. జిల్లావ్యాప్తంగా అజోల్ల, బయోచార్, కంపోస్ట్ ఎరువుల తయారీ, ఇంకుడు గుంతల నిర్మాణం, ఫామ్ పౌండ్స్ నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మెప్మా పీడీ రాజేష్, జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు కాలేజీల అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి

- ఆకర్షణీయమైన బ్రోచర్లతో విద్యార్థులను మోసం చేస్తున్న కార్పొరేట్ కాలేజీలు
- ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేటు కాలేజీలను వెంటనే సీజ్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పల రవీందర్ డిమాండ్




**భద్రాచలం టౌన్, జూన్ 3 ప్రజాజ్యోతి :** ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గళవారం పట్టణ కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాచలం పట్టణం లో ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను, వారి తల్లి తండ్రుల ను ఆకర్షణీయమైన బ్రోచర్లతో విద్యార్థుల ను బురిడీ కొట్టిస్తున్న ప్రైవేటు కాలేజీల యాజమాన్యం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం నకిలీ బ్రోచర్ల తో ప్రచారం చేస్తుంటే విద్యా శాఖ అధికారులు నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటోనని ప్రశ్నించారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేటు కాలేజీలపై సంభందిత అధికారులు వెంటనే విచారణ జరిపించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం లో ఆదివాసి విద్యార్థులే ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఉన్నారని ఆదివాసి విద్యార్థులను కార్పొరేట్ కాలేజీలు యాజమాన్యం బురిడీ కొట్టించి ఆదివాసి విద్యార్థులను అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని ప్రైవేటు కాలేజీల యాజమాన్యం కొంతమంది విద్యార్థుల విలువైన సర్టిఫికెట్లు తమ దగ్గర ఉంచుకుని పెండింగ్ ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు విద్యార్థుల చేతికి ఇస్తాం లేకుంటే ఇయ్యాం మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అంటూ విద్యార్థుల పై కొంత మంది కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు బుకాయిస్తు ఆదివాసి విద్యార్థులను బెదిరిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు మరలా జరగకుండా కాలేజీల యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులకు భిన్నంగా ప్రైవేటు కాలేజీలు నిర్వహిస్తున్న కాలేజీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు ఉన్న కాలేజీలను డీస్ ప్లే పెట్టాలని మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని డిమాండ్ చేశా రు. అనుమ తులు లేని కాలేజీలను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. అమాయక ఆదివాసి విద్యార్థులను ర్యాంకుల పేరిట బురిడీ కొట్టిస్తున్న ప్రైవేటు కాలేజీల యాజమాన్యం పై విద్యా హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచాలం పట్టణంలోని ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్ల దాందా యదేచ్ఛగా నడిపిస్తుంటే విద్యా శాఖ అధికారులు నోరు మెదపక పోవటం కారణాలు ఏమిటోనని అధికారులను ప్రశ్నించారు. విద్యా శాఖ అధికారులు తక్షణమే స్పందించి కార్పొరేట్ కాలేజీల పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంపత్ చందర్రావు కిరణ్ అశోక్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు





**ఇల్లందు, జూన్ 3, ప్రజాజ్యోతి :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీరా బావ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా శ్రీ సువర్చల సహిత అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలివేరీ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీను, తోట లలిత శారదా, టిబిజికెఎస్ నాయకుడు ఎస్. రంగనాథ్, బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మునిగంటి శివ, కడంగంచి వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, రామ్ లాల్ పాసి, అజ్మీరా నరేష్, గుగులోత్ సోమన్న, భూక్యా నందు, బోడ రమేష్, గుగులోత్ శ్రీనివాస్, మాలోత్ రాము, అజ్మీరా రాందాస్, భూక్యా శ్రీను, ధరావత్ రమేష్, నెమలి నిఖిల్, ములుగుండు ఉపేందర్, ఈదుల ముత్తయ్య, బజారు సత్యనారాయణ, వార రమేష్, ఇమ్రాన్, పూర్ణా చారి, వీరబాబు, చిన్నారి, కొండు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు పక్కాఇలు మంజూరు చెయ్యాలి

- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి



**చర్ల, జూన్03, ప్రజాజ్యోతి :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అటు ప్రభుత్వానికి ఇటు అధికారులకు తెలియజేస్తూ నిరంతరం శ్రమించే పాత్రికేయులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనునిత్యం శ్రమించే పాత్రికేయుల పట్ల ఉదార స్వభావంతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని జర్నలిస్టుల కుటుంబాలకు విద్య, వైద్యం రాయితీలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న పాత్రికేయుల పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగ కల్పన లేక ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చెయ్యాలన్నారు. షెడ్యూల్ ఏరియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లల చదువులకు ప్రైవేట్ పాఠశాలలు రాయితీలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఉదోట సూరిబాబు, కోశాధికారి దొడ్డి హరీ నాగవర్మ, ఉపాధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, సభ్యులు పుష్పగిరి, జి. లక్ష్మణ్ కుమార్, బి. రాధిక, ఎం సాగర్, బి. వినోద్, మద్ది లక్ష్మీనరసింహ రెడ్డి, జి. సురేష్, రాజేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరానికి లక్ష రూపాయలు విరాళం



**భద్రాచలం టౌన్, జూన్ 3, ప్రజాజ్యోతి:** భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న సాయి బాబా మందిరానికి చెరుకూరి సత్యవాణి జ్ఞాపకార్ధంగా కుటుంబ సభ్యులు చెరుకూరి మల్లికార్జున రావు మంగళవారం ఒక లక్ష రూపాయలు విరాళముగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ మాట్లాడుతూ అన్నప్రసాద సత్రం ముందు వెయ్యదలచిన షెడ్డు నిర్మాణమునకు ఈ విరాళం అందించి నట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా అన్నదాన సత్రం దగ్గర గురువారం భోజనానికి లోపల హాలు నిండిన సమయం లో భక్తులు రోడ్డుపై నిలుచోని బారులు తీరి ఉండటం గమనించిన చెరుకూరి మల్లికార్జున రావు విరాళం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గొర్ల వెంకటేశ్వర్రావు, ప్రధాన అర్చకులు శ్రీరామ్ శర్మ, బొల్లా సత్యనారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన చావ్వకుల వెంకటేశ్వరరావు



**భద్రాచలం టౌన్, జూన్ 3, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చావ్వకుల వెంకటేశ్వరరావు కీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ చేతుల మీదుగా ఎస్ఐగా పదోన్నతి పత్రం పొందారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు పట్టణవాసులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం కల్చరల్ , జూన్ 3,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలి గోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## మహిళలపై జరిగే హింస, వేధింపులకు భయపడవద్దు



**ఇల్లందు, జూన్ 3, ప్రజాజ్యోతి :** ప్రస్తుత సమాజంలో మహిళలపై జరిగే హింస, వేధింపులకు భయపడవద్దని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. మంగళవారం ఇల్లందు కోర్టు ఆవరణలో మహిళలపై అఘాయిత్యాలపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని, లైంగిక వేధింపులు, గృహ హింస, వివక్ష వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు చట్టబద్ధమైన మార్గాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ సునీత మాట్లాడుతూ సఖి కేంద్రం మహిళలకు న్యాయ, వైద్య, మానసిక, సామాజిక సహాయాన్ని ఒకే వేదికపై అందిస్తుందని పేర్కొన్నారు. బాధిత మహిళలు నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించేందుకు సఖిని సంప్రదించవచ్చని, 181 హెల్ప్ లైన్ ద్వారా కూడా సహాయం పొందవచ్చన్నారు. మహిళా హక్కుల పరిరక్షణకు చట్ట పరిజ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. మహిళలపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే దిశగా ముందడుగుగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, సామాజిక కార్యకర్తలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి




**ఇల్లందు, జూన్ 3, ప్రజాజ్యోతి :** గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. మంగళవారం స్థానిక జగదాంబ సెంటర్ లో గంజాయి నిర్మూలన, హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రేపటి సమాజం ఆరోగ్యవంతంగా ఉండాలంటే యువత మాదకద్రవ్యాల బారిన పడవద్దన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు బానోత్ సూర్య, శ్రీనివాస్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టీవీ చౌదరి వర్ధంతి వేడుకలు

**ఇల్లందు, జూన్ 3, ప్రజాజ్యోతి :** ఏఐటియుసీఐ నేత టీవీ చౌదరి 6వ వర్ధంతి వేడుకలను మంగళవారం విఠల్ రావ్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసీఐ కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. సారయ్య టివి చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీ చౌదరి రాష్ట్ర వ్యవసాయ సంఘం నాయకునిగా రైతులకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. సిపిఐ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని, 14 సంవత్సరాలు సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఉంటూ జిల్లాలో సిపిఐ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, నాయకులు బొల్లి కొమరయ్య, నెల్లి కొమరయ్య, షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.




## ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి - యెర్రా కామేష్

**పాల్వంచ(రూరల్), జూన్ 03, ప్రజా జ్యోతి :** పట్టణ పరిధిలో గల ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించా లని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళ వారం ఎస్సీ కాలనీలో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఎస్సీ కాలనీలో మంచినీరు సదుపాయం లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా పైపు లైన్ పేరుతో కాలనీలోని రోడ్లను త్రవ్వి పూడ్చకుండా ఉండటం



మూలంగా కాలనీ వాసులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోజుల తరబడి కాలువలు శుభ్రం చేయకపోవడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుందన్నారు. కాలనీ వాసులు ఎవరైనా చనిపోతే పూడ్చి పెట్టడానికి స్మశానం కూడా లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. ప్రభు త్వం వెంటనే స్పందించి ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సాయి,జెట్టి నరసింహ రావు,సలవా డి ఎర్రయ్య,నిట్ట నర్సింహరావు,నక్క సత్యం,గుడివాడ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జె.కె. అహ్మద్ కు జన్మదిన శుభాకాంక్షలు



**పాల్వంచ(రూరల్), జూన్ 03,ప్రజా జ్యోతి:** నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ జన్మదినం సందర్భంగా మంగళవారం పాల్వంచ పట్టణంలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో అహ్మద్ తో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ అహ్మద్ సేవలు అభినందనీయం అన్నారు. గత 31 సంవత్సరాలుగా నిర్విరామంగా అనేక కార్యక్రమాలు చేస్తున్న అహ్మద్ సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. నేటి యువత అహ్మద్ సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎం.డి. మంజూరు, సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, చిమ్మి నాయుడు, వేలాద్రి, అహ్మద్, జాకీర్, రామనాయుడు, ఓం ప్రకాష్, సక్కుబాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు కోర్టులో 14వ తేదీ వరకు మెగా లోక్ అదాలత్



**టేకులపల్లి,జూన్03,ప్రజాజ్యోతి :** సత్వర న్యాయం అందించే ఉద్దేశంతో వహిస్తున్నలోక్ అదాలత్ కేసులు సత్వర పరిష్కారానికి వేదికగా మారుతుందని టేకులపల్లి ఎస్ఐ ఆల కుంట రాజేందర్ అన్నారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 4నుంచి 14 వరకు నిర్వహించే మెగా లోక్ అదాలత్ లో పాల్గొనాలని ఎస్సై ఆలకుంట రాజేందర్ అన్నారు. మంగళవారం టేకుపల్లి పోలీస్ స్టేషన్ లో అయన మాట్లాడుతూ కేసుల్లో రాజి పడ దగిన వారు ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ 4 నుంచి 14 వరకు ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్ ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు




**టేకులపల్లి, జూన్ 3, ప్రజాజ్యోతి :** భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం ఆర్డీవో మధు అన్నారు. మంగళవారం టేకులపల్లి మండలంలోని రెవిన్యూ సదస్సులు తొలి రోజు ప్రేగళ్లపాడు, రాంపురం, కొత్తతండా, పెట్రాం చెలక, ఎర్రయిగూడెం మొత్తం ఐదు గ్రామ పంచాయితీలలో నిర్వహించారు. ప్రేగళ్లపాడు గ్రామపంచాయితీలో జరిగిన రెవిన్యూ సదస్సును కొత్తగూడెం ఆర్డీవో మధు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్య పరిష్కారానికే భూభారతి అని, దీనిలో భాగంగా నిర్వహించిన సదస్సు లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలి రోజు 601 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పూర్తిగా పరిశీలించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్.వీరభద్రం, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం




**పాల్వంచ(రూరల్), జూన్ 03,ప్రజా జ్యోతి :** జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక కె.ఎస్.పి. రోడ్డులో పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో జూన్ 2,3 తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో రాష్ట్ర సాధనలో అగ్రభాగాన నిలిచిన ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఉద్యమకారులకు శాలువాలతో సత్కరించి మెమొంటో ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మంజూర్, మసూద్, మంతపురి రాజు గౌడ్, చెరుకు అశోక్, సమి, ఇజ్జగాని రవి గౌడ్, హసీబ్, బొల్లం భాస్కర్, మురళీకృష్ణ, గడ్డం సీతారాములు, సురేష్ నాయక్, జాని, అప్పల నాయుడు, ఆకుల రాములు తదితరులను సన్మానించారు. కార్య నిర్వాహకులు కొండల్ రావు, బిక్కసాని సుధాకర్, ఎల్లారావు, నర్సింహా కుమార్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.